# ప్రైవేట్ టీచర్లకు భీమా సౌకర్యం కల్పించాలి

- జిల్లా ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
- ప్రైవేట్ టీచర్లకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులతో గౌరవించాలి
- సీఎం రేవంత్ రెడ్డి ప్రైవేట్ టీచర్లను గుర్తించాలి
- ప్రభుత్వ టీచర్లతో సమానంగా ప్రైవేటు పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ప్రైవేటు టీచర్లు
- ప్రైవేట్ టీచర్ల ఫోరం జిల్లా అధ్యక్షులు బాలసాయి హరిప్రసాద్
- విద్యాశాఖ ఉన్నతాధికారులు ప్రైవేట్ టీచర్లను గుర్తించాలి



**మాసాయిపేట సెప్టెంబర్ 4 (సిరి న్యూస్):** ప్రైవేట్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ప్రైవేటు టీచర్లకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం (టీపీటిఎఫ్) మెదక్ జిల్లా అధ్యక్షులు బాలసాయి హరిప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపునివ్వాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు బిఈడి, టిటిసి, టిపిటి, హెచ్ పి టి, పీజీ లు చదివి ఉన్నత విద్యార్హతలు కలిగి ఉండి, టెట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఎన్నో సంవత్సరాలుగా ప్రైవేట్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు సరైన గుర్తింపు లేదని ప్రైవేట్ టీచర్లు ఆవేదన చెందుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులు ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తినే నమ్ముకొని విధులు నిర్వహిస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తినే నమ్ముకొని విధులు నిర్వహిస్తున్న వారికి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు సరైన గుర్తింపునిచ్చి, ప్రైవేట్ టీచర్లకు బీమా సౌకర్యాన్ని కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ప్రైవేట్ టీచర్లకు హెల్త్ కార్డులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. విద్యాశాఖ నిర్వహించే పరీక్షలలో ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు రాణించడానికి ప్రైవేట్ పాఠశాలల టీచర్లు విశేషంగా కృషి చేస్తూ సేవలందిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వం, విద్యాశాఖ ఉన్నతాధికారులు ప్రైవేట్ టీచర్ల సేవలను గుర్తించి వారికి సరైన గౌరవం పొందేలా కృషి చేయాలని కోరారు.

# ఘనంగా మండల స్థాయి కళా ఉత్సవ్ పోటీలు

- కలలకు కలపవల్లి కొల్చారం



**కుల్చారం సెప్టెంబర్ 4 (సిరి న్యూస్) :** కొల్చారం మండల కేంద్రం ప్రజాపరిషత్తు కార్యాలయంలో గురువారం నాడు జరిగిన కళా ఉత్సవ్ ఆహుతులను ఆకట్టుకుంది ఎంతోమంది చిన్నారులు చక్కని వేషధారణతో తమతమ కళలను ప్రదర్శించడం జరిగింది వివిధ పాఠశాల నుండి వచ్చినటువంటి చిన్నారులు వారి ఉపాధ్యాయుల వద్ద శిక్షణ పొంది చక్కటి కలను ప్రదర్శించి ఆహుతల యొక్క చప్పట్లకు చురకొన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ మండల స్థాయిలో గెలుపొందినటువంటి వారు జిల్లా స్థాయిలో పోటీలు ఉంటాయి అందులో పాల్గొని మండలము మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా వారు మాట్లాడడం జరిగింది జడ్జిలుగా శ్రీమతి సరిత శ్రీమతి గీత, ప్రియాంక మరియు పాఠశాలల నుంచి పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బదులు తలెత్తకూడదు


- వినాయక నిమజ్జన్న ఏర్పాట్లను పరిశీలించిన నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట. సెప్టెంబర్ 4. (సిరి న్యూస్)** వినాయక నిమజ్జనానికి కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించిన టి జి ఐ సి చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి స్థానిక మున్సిపల్ కమిషనర్ శివాజీ, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశం , మునిసిపల్ రెవెన్యూ సిబ్బందితో కావలసిన ఏర్పాట్ల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ వినాయక నిమజ్జనం ఏర్పాట్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు శంకర్ గౌడ్, నాగరాజు గౌడ్, పిల్లోడి విశ్వనాథం, గుండు రవి, వార్డు ఇన్చార్జిలు విష్ణువర్దన్ రెడ్డి, కోడూరు శరత్ చంద్ర, బిట్ల ప్రేమ్ కుమార్, ముగిటి భరత్, మండల మైనారిటీ అధ్యక్షులు షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మించి మోసం చేసిన కానిస్టేబుల్

- ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మాయమాటతో వల
- గడ్డి మందు తాగి యువతి ఆత్మహత్య



**శివంపేట్ సెప్టెంబర్ 4 ( సిరి న్యూస్) :** ప్రేమించిన వ్యక్తి పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఫోన్ నెంబర్ బ్లాక్ లో పెట్టడంతో ఓ యువతి గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని తాళ్లపల్లి తాండలో చోటు చేసుకుంది. తండా వాసులు తెలిపిన వివరాల ప్రకారం.. బానోత్ కేశ్య మూడవ కూతురు సక్కుబాయి 21, ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తుంది. నారాయణఖేడ్ చెందిన సుధాకర్ అలియాస్ సిద్దు, సంగారెడ్డిలో కానిస్టేబుల్గా పనిచేస్తున్నాడు. సుధాకర్ సక్కుబాయి గత రెండేళ్ల క్రితం నుంచి ప్రేమించుకుంటున్నారు. సక్కుబాయి పెళ్లి చేసుకుందామని అడగడంతో సుధాకర్ రెండు నెలల నుంచి ఫోను మాట్లాడటం మానేసి నెంబర్ బ్లాక్ పెట్టాడు. దీంతో మనస్థాపానికి గురైన ఆమె సోమవారం తాళ్లపల్లి తండాలో తన ఇంటి వద్ద గడ్డి మందు తాగింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బహదూర్ పల్లిలో ఓ ప్రైవేటు హాస్పిటల్లో చేర్చారు. అక్కడి నుంచి గాంధీ హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందింది. ఘటనపై మృతురాలి తండ్రి కేశ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# దామర చెరువును తనిఖీ చేసిన హైడ్రా బృందం

- ఎఫ్టీఎల్ బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాల పరిశీలన



**సిరి న్యూస్ జిన్నారం :** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 21 లో దామరచెరువు ఎఫ్టీఎల్ బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారన్న ఫిర్యాదులపై హైడ్రా అధికారుల బృందం గురువారం దామర చెరువును సందర్శించి పరిశీలించారు. ఈ మేరకు హైడ్రా సిఐ బాలరాజు, డి ఈ అర్చన మాట్లాడుతూ.. దామర చెరువు ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్లలో తేజ కన్స్ట్రక్షన్స్ మైత్రి హోమ్స్ అక్రమంగా విల్లాల నిర్మాణం చేపడుతున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో చెరువును పరిశీలించడం జరిగిందన్నారు. చెరువు కబ్జాకు గురైన తీరును అన్ని కోణాల్లో సర్వే చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎక్కడైనా చెరువులు కుంటలు నాళాలు కబ్జా గురైనట్లు తమ దృష్టికి వస్తే తప్పకుండా చర్యలు ఉంటాయని అధికారులు బృందం స్పష్టం చేసింది. కార్యక్రమంలో హైడ్రా ఎమ్మార్వో హర్దీప్ సింగ్ జిన్నారం ఎమ్మార్వో దేవదాస్ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# క్రీడలలో గెలుపు ఓటమిలు సహజం

**గుమ్మడిదల, సెప్టెంబర్ 4 (సిరి న్యూస్) :** క్రీడలలో గెలుపు ఓటమిలు సహజమని ప్రతి ఒక్కరూ గెలుపు కోసం కృషి చేయాలని గుమ్మడిదల మండల విద్యాధికారి రాంబాబు అన్నారు. గత మూడు రోజులుగా పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలో జరుగుతున్న మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడోత్సవాల ముగింపు సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు గురువారం బహుమతుల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి చెందిన విద్యార్థులు గెలుపు కోసం పాటుపడాలని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు క్రీడల పట్ల మక్కువ చూపాలని తెలిపారు. విద్యార్థులు కేవలం చదువుపైనే దృష్టి సారించడంతోపాటు ఆటలలో కూడా చక్కటి ప్రాణ్యాన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గోపాల్ కుమార్, పీడీలు ఏసుపాదం, కాంతం, విజేత కుమారి, ఉపాధ్యాయులు ప్రసాద్ ఈశ్వర్, విశ్వనాథ్, జ్యోతి, సునీత విజయ్ కుమార్, హరీష్ కుమార్, బిక్షపతి రెడ్డి, వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ జైపాల్ రెడ్డి, ప్రగతి స్కూల్ కరస్పాండెంట్ స్వేచ్ఛ రెడ్డి, వివేకానంద స్కూల్ ప్రిన్సిపల్ లతా తదితరులు పాల్గొన్నారు.

